నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

ఆదివారం 26 నవంబర్ 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12
SUNDAY, NOVEMBER 26, 2023 | | PAGES


## నేడు రామన్న రోడ్ షో



**వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేటలో మంత్రి కేటీఆర్ ప్రచారం**

సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్ ఆదివారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండల కేంద్రాల్లో నిర్వహించే రోడ్‌షోల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 3.30గంటలకు వీర్నపల్లి, సాయంత్రం 4 గంటలకు ఎల్లారెడ్డిపేట, 5గంటలకు గంభీరావుపేట రోడ్‌షోలో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. అమాత్యుడి రాక సందర్భంగా పార్టీ నాయకులు భారీ ఏర్పాట్లు చేశారు.

**- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)**



# వేములవాడ.. ప్రగతిబాట

**స్వరాష్ట్రంలో రూ.4,500 కోట్లతో అభివృద్ధి**

- తొమ్మిదిన్నరేండ్లలో ఆదర్శంగా నియోజకవర్గం
- రాజన్నపై అపవాదను తొలగించిన సీఎం కేసీఆర్
- దివ్యధామంగా ఎములాడ క్షేత్రం ● ముంపు గ్రామాల ప్రజల సమస్యలకు పరిష్కారం
- మెట్ట ప్రాంతం సస్యశ్యామలం ● మల్కపేట రిజర్వాయర్ పూర్తి
- కొత్తగా రెవెన్యూ డివిజన్, మూడు మండలాలు
- చేరువైన విద్య, వైద్యం ● ఇంటింటికీ సంక్షేమం
- సబ్బండవర్గాల ఆనందం

వివరాలు 10లో..



మల్కపేట పంప్‌హౌస్ నుంచి వస్తున్న నీళ్లు

నాడు తాగు, సాగునీటికి తండ్లాడిన వేములవాడ నియోజకవర్గం, స్వరాష్ట్రంలో ప్రగతి బాటపట్టింది. ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం, జిల్లా మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు ప్రత్యేక కృషితో అన్నింటా దూసుకెళ్తున్నది. గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో ₹4500 కోట్లతో పనులు చేయగా, అభివృద్ధి పరవళ్లు తొక్కింది. మరోవైపు ఇంటింటికీ సంక్షేమం దరిచేరింది. ఇప్పటికే 60వేల ఎకరాలకు సాగునీరు అందుతుండగా, ఇటీవలే మల్కపేట రిజర్వాయర్ పూర్తయింది. మరో లక్ష ఎకరాలకు సాగునీరు అందబోతున్నది. ప్రధానంగా ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ వేములవాడకు వచ్చి, రాజన్నను దర్శించుకుంటే పదవులు పోతాయని నాటి కాంగ్రెస్ పాలకులు చేసిన అపవాదును తొలగించారు. మొదటిసారి వచ్చినప్పుడే అభివృద్ధికి బాటలు వేసి, దివ్యధామంగా మలిచేందుకు అడుగులు వేశారు. కొత్తగా వేములవాడను రెవెన్యూ డివిజన్, వేములవాడ రూరల్, రుద్రంగి, భీమారం మండలాలను ఏర్పాటు చేసి పాలనను చేరువ చేశారు.

**- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)/వేములవాడ**



వేములవాడ కోర్టు సమీపంలోని మైదానంలో సిద్ధమైన వేదిక

## నేడు వేములవాడకు ప్రగతి ప్రదాత కేసీఆర్

- బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడకు మద్దతుగా ప్రజా ఆశీర్వాద సభ
- కోర్టు సమీపంలోని మైదానంలో వేదిక
- హాజరుకానున్న ముఖ్యమంత్రి
- ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్
- ఇప్పటి వరకు పదకొండు సభలు సక్సెస్
- బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

..2లో

అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్న ప్రగతిప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్, నేడు వేములవాడకు రానున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదకొండు సభల్లో పాల్గొని జోష్ నింపిన ఆయన, ఆదివారం జగిత్యాల సభ అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకానున్నారు. కోర్టు సమీపంలోని మైదానంలో సభా వేదికను సిద్ధం చేస్తుండగా, బీఆర్ఎస్ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. విజయవంతం కోసం భారీగా జన సమీకరణ చేస్తున్నారు. శనివారం రాత్రి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు.

## కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే

- ఆ పార్టీకి అవకాశమిస్తే ఉచిత కరెంట్ పోతది
- మోటర్లకు మీటర్లస్తయి ● రైతుల బతుకు ఆగమైతది
- మళ్లీ పాత రోజులు వస్తయి
- బాయిలకాడ జాగారమే అయితది
- ఆ నాయకులను నమ్మనే నమ్మద్దు
- కేసీఆర్‌ను గెలిపించుకుంటేనే మనకు బతుకు
- తేల్చి చెబుతున్న అన్నదాతలు

మధ్యపేజీలో..



కాంగ్రెసోళ్లవి సోయి ఉన్న మాటలా..? లేక సోయిలేని మాటలా..? అర్థం కావడం లేదు. మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని అంటున్నరు. వాళ్లు రైతుల బాధలు ఎరుకున్నోళ్లు అయితే మంచిగుండు. కాంగ్రెసోళ్లు మళ్లగిట్ల వస్తే వట్టిగా రైతులను ఆగం చేస్తరు. నా పుట్టుక సంది చూస్తున్న ఏ ప్రభుత్వం మా రైతుల గురించి ఇంతగానం తపన బడ్డది ఎరుకనే లేదు. ఆ కాంగ్రెసోళ్లు పాలించినప్పుడు నీళ్లు, కరెంటు సక్కగా లేదు. ఏసిన పంట చేతికస్తదా..? రాదా..? అనే రందీ ఉండేది. కానీ రైతు బిడ్డ అయిన కేసీఆర్ సారు మాకోసం తపన పడుతున్నడు. 24 గంటల కరెంటు ఇస్తున్నడు. ఇప్పుడు ఏ మోటరు, స్టార్టరు, ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతలేదు. ఏసిన పంటపై కూడా ఎలాంటి రందీ లేకుండా బతుకుతున్నం. ఈ టైంల ఆగమై మళ్ల గిట్ల కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే అయితది. 24గంటల కరెంట్ పోతది. మూడు గంటలే వస్తది. అది ఎప్పుడొస్తదో తెల్వదు. మోటర్లకు మీటర్ల కూడా వస్తయి. ఆ పార్టీ నాయకులను నమ్మనే నమ్మద్దు. మా కోసం ఆరాటపడే కేసీఆర్ సారే మాకు కావాలి. ఆయనకే ఓటు వేసి గెలిపించుకుంటం.

**- పంతంగి బక్కయ్య, రైతు, హరిదాస్‌నగర్ (తెలంగాణచౌక్)**

## మీ సేవకుడిగా వస్తున్నా.. ఆశీర్వదించండి

- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- మల్కపేటలో గౌడ సంఘం సభ్యులతో సమావేశం



మల్కపేట గ్రామంలో మాట్లాడుతున్న వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

..11లో